క్లుప్తంగా

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత

సంతబొమ్మాళి: మేఘవరం పంచాయతీ సూరాడవానిపేటలోని ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని పలువురు సూచించారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు సూరాడ ధనరాజు, ఎస్.జోగారావు, సూరాడ రాయుడు, చెంచయ్య, ఉపాధ్యాయులు రవికుమార్, దుర్గారావు ఉన్నారు.

పలాస ఎమ్మెల్యేను కలిసిన ఉద్యోగులు



ఎమ్మెల్యే శిరీషాను అభినందిస్తున్న ఏపీఎన్జీవో కార్యవర్గ సభ్యులు

కాశీబుగ్గ: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషాను నియోజకవర్గ ఏపీఎన్జీవో శాఖ కార్యవర్గం సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. సంఘ అధ్యక్షులు బోనెల గోపాలరావు, నాయకులు పొట్నూరు శ్రీనివాసరావు, గిరి, పాపారావు, డాక్టర్ సునీల్, డాక్టర్ మౌనిక, ఎస్ రామారావు, త్రివేణి, రోజా, ఉదయ్‌శంకర్, రిషీకేశ్వరరావు, శ్రీనివాసరావు, కామేశ్వరరావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే శిరీషాను కాశీబుగ్గ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ మురళీకృష్ణంనాయుడు కూడా కలిసి అభినందించారు. అటవీ రేంజ్ పరిధి గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

సికిల్‌సెల్ వ్యాధిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏపీఎం ప్రసాదరావు

కాశీబుగ్గ: మందస మండలం సవరమధ్య గ్రామంలో ప్రపంచ సికిల్‌సెల్ వ్యాధి దినోత్సవం సందర్భంగా స్వయం సహాయక సంఘాలతో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు వ్యాధి గురించి వివరించారు. రక్తంలో హిమోగ్లోబిన్‌పై ప్రభావం చూసే వ్యాధని అందుకు ఒక తరం నుంచి మరో తరానికి వెళ్లకుండా అప్రమత్తం కావాలన్నారు. వీవోఏ గుర్రు లక్ష్మీకాంతం, డ్వాక్రా గిరిజన మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబా పుట్టినరోజు వేడుకలు



అభిమానుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న శ్రీధర్‌బాబా

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ శివాజీనగర్‌లోని శిర్డీసాయి మందిరం ఆలయ ధర్మకర్త, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్‌బాబా పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. సన్నిహితులు, స్నేహితులు, మిత్రులు, శ్రేయాభిలాషులు, అభిమానులు, కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అభిమానులు భారీగా తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దువ్వాడ ఆప్తమిత్రులు, అభిమానులు, దువ్వాడ నవీన్‌కుమార్, కూన హేమాచలం, కలిగాన కాళిదాస్, చాపర వినోద్, రాము, నిరంజన్, సత్తారు తేజేశ్వరరావు, శ్యాంసుందరరావు, కొవ్వూరు సంతోష్, మెట్ట దశరథ, టి. శ్రీను, ఉంగ అనిల్ తదితరులున్నారు.

విద్యార్థుల్లో అభ్యసనాశక్తి మెరుగుపడాలి



టెక్కలి మెయిన్ స్కూల్‌లో విద్యార్థుల అభ్యసనా శక్తిని తెలుసుకుంటున్న అధికారులు

టెక్కలి: విద్యార్థుల్లో అభ్యసనా శక్తి మెరుగుపడే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సమగ్ర శిక్షా ఏఎంవో జి.లక్ష్మీనారాయణ అన్నారు. ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన 90 రోజుల విద్యా ప్రవేశ్ బేస్ లైన్ టెస్ట్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మెయిన్ స్కూల్, శ్రీనివాసనగర్ ఎంపీపీఎస్ స్కూల్, కంచ్రవీధి ఎంపీపీఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు బుధవా రం బేస్ లైన్ టెస్ట్‌ను నిర్వహించారు. డైట్ సీనియర్ లెక్చరర్ ఎ.గౌరీశంకర్, ఎంఈవోలు డి.తులసీరెడ్డి, డి.చిన్నారావు ఉన్నారు.

కంచిలిలో అంధకారం!

కంచిలి: కంచిలి పంచాయతీ పరిధిలో పలు చోట్ల వీధిలైట్లు కాలిపోయాయి. దీంతో స్థానికులు చిమ్మచీకట్లో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా మెయిన్‌రోడ్డులో పరిశీలిస్తే.. మఠం కంచిలి, బీపీ కాల, స్టేట్ బ్యాంక్, రైల్వేస్టేషన్ జంక్షన్ల వరకు ఒకవైపు పూర్తిగా వీధిలైట్లు వెలగడం లేదు. ప్రజలు చీకటితో ఇబ్బంది పడుతున్నా పంచాయతీ యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

● కాలువలను కప్పేసిన జంగిల్



ఆర్టీసీ డిపో సమీపంలో చెత్తతో నిండిపోయిన సాగునీటి కాలువ



తొలుసూరుపల్లి సమీపంలో కాలువలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు



మెళియాపుట్టి రోడ్డులో ఉన్న ఎడమ ప్రధాన కాలువను కప్పేసిన పిచ్చిమొక్కలు

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో భారీవర్షాలు పడక ముందే సాగునీటి కాలువల్లో పేరుకుపోయిన జంగిల్‌ను తొలకించాలని రైతులు కోరుతున్నారు. మెళియాపుట్టి రోడ్‌లో గల వంశధార ఎడమ ప్రధాన కాలువతో పాటు స్థానిక ఆర్టీసీ డిపో, తొలుసూరుపల్లి సమీపంలోని సాగు నీటి కాలువల్లో జంగిల్ పేరుకుపోయింది. దీంతో శివారు ప్రాంతాలకు సాగు నీరు అందే పరిస్థితి లేదు. అధికారులు స్పందించి తక్షణమే జంగిల్‌ను తొలగించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. –టెక్కలి

రైతులకు సహకరిస్తాం



పలాస: విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిరీషా

పలాస: రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా చెప్పారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి చినబాడాంలో రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలు, ఎరువులను పంపిణీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గానికి 3,163 క్వింటాళ్ల వరి విత్తనాలు వచ్చాయని చెప్పారు. మందస సబ్‌ప్లాన్ మండలంగా ఎంపిక కావడంతో 90 శాతం రాయితీపై గిరిజన రైతులకు సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, పి.విఠల్, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, పలాస ఏడీఏ ఎల్.మధుసూదనారవు, ఏవోలు ఉన్నారు.

వరి విత్తనాలు పంపిణీ

కోటబొమ్మాళి: మండలంలోని వాంగ్రాడ, చిన్నబమ్మిడి, పెద్దబమ్మిడి గ్రామలకు చెందిన రైతులకు నిమ్మాడ గ్రామంలో ఎంపీటీసీ సభ్యురాలు కింజరాపు లలితకుమారి వరి విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కింజరాపు హరివరప్రసాద్, టెక్కలి వ్యవసాయశాఖ ఏడీ బీవీ తిరుమలరావు, ఏవో ఎస్.గోవిందరావు, ఆర్‌బీకే అసిస్టెంట్ ఎస్.శివకుమార్ పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: మండలంలోని నౌపడ, మేఘవరం రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. విత్తన నిల్వలు తగినన్ని ఉన్నాయని రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పిలక రవికుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు సుగ్గు శాంతిస్వరూప్‌రెడ్డి, కర్రి విష్ణుమూర్తి, వాడరేవు కృష్ణ ఉన్నారు.

సకాలంలో విత్తనాల పంపిణీ

నందిగాం: మండల కేంద్రమైన నందిగాం రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఏవో శ్రీకాంత్ వర్మ ఆధ్వర్యంలో వరి విత్తనాలు, విత్తనశుద్ధి మందులను రైతులకు టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. రైతులకు సకాలంలో విత్తనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏవో మాట్లాడుతూ.. మొదటి విడతగా 1094 క్వింటాళ్ల ఇంద్ర, అమర, శ్రీధృతి, సాంబ, మార్టేరు సాంబ రకాల విత్తనాలు పంపిణీ చేస్తున్నామన్నారు. విత్తనాలను సూక్రోమోనాస్‌తో శుద్ధి చేసి విత్తుకోవాలని సూచించారు. టీడీపీ నాయకులు పినకాన అజయ్‌కుమార్, మళ్ల బాలకృష్ణ, పోలాకి చంద్రశేఖర్, కొన్ని ప్రసాదరావు, మట్ట భావన్‌కుమార్, బెండి గిరి ఉన్నారు.



సంతబొమ్మాళి: రైతులకు విత్తనాలను అందజేస్తున్న నాయకులు, అధికారులు



కోటబొమ్మాళి: రైతులకు విత్తనాల పేకెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



నందిగాం: విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

శివారు భూములకు సాగునీరు అందించండి



గొల్లూరు వద్ద వంశధార కాలువపై కూలిన వంతెనను పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు

● మంత్రి అచ్చెన్నాయుడు

నందిగాం: వంశధార ఎడమ ప్రధాన కాలువలో టెక్కలి మండలం పరుశురాంపురం నుంచి పలాస మండలం జగన్నాథసాగరం వరకు ఉన్న జంగిల్‌ను తక్షణం తొలగించి సాగునీరు విడిచిపెట్టే సమయానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం ఆయన పలాస మండలం టెక్కలి పట్నం వద్ద జంగిల్‌తో నిండిపోయిన ప్రధాన కాలువను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషాతో కలిసి పరిశీలించారు. అనంతరం నందిగాం మండలం గొల్లూరు వద్ద వంశధార కాలువపై కూలిన వంతెనను, కాలువను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సాగునీటి కోసం ఎలాంటి ఇబ్బంది రైతులు పడకుండా శివారు ప్రాంతాలకు అందివ్వాలంటే కాలువలో ఉన్న జంగిల్‌ను తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ విషయంపై అక్కడ నుంచేఫోన్‌లో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తక్షణం జంగిల్ క్లియరెన్స్ జరిగేలా చూడాలని కోరారు. పలాస మండలం జగన్నాథసాగరానికి ఈ సీజన్‌లో నీరు విడిచిపెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంశధార ఎస్ఈ బి.రాంబాబు, ఈఈ బి.శేఖర్‌బాబు, వజ్జ బాబూరావు, పినకాన అజయ్‌కుమార్, కింజరాపు హరిప్రసాద్, మామిడి రాము, బగాది శేషు, మదన్‌గౌడ్ ఉన్నారు.

స్టూడెంట్ కిట్లను అధికారులే పాఠశాలలకు చేర్చాలి

కవిటి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు ఉచితంగా అందిస్తున్న స్టూడెంట్ కిట్లను మండల విద్యాశాఖ వర్గాలే పాఠశాలలకు చేర్చాలని యూటీఎఫ్ మండల నేతలు డిమాండ్ చేశారు. కవిటి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు జానకీరావు ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ జాడపుడి ఆర్ఎస్‌లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 117ను రద్దు చేయాలని సభ్యులు తీర్మానించారు. నిబంధన ప్రకారం స్టూడెంట్ కిట్లను పాఠశాల కేంద్రానికి చేర్చాలని ఎంఈవోలను అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధ్యాయులే వాహనాన్ని పెట్టుకుని సొంత డబ్బులతో మండల కేంద్రానికి వెళ్లి పుస్తకాలను తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ.మురళి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఆర్.జగదీష్, కోశాధికారి మనోజ్ మహారాణా, గౌరవ అధ్యక్షులు కె.కృష్ణారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

పర్యావరణ పరిరక్షణకు విత్తనపు ఉండలు దోహదం

సంతబొమ్మాళి: పర్యావరణ పరిరక్షణకు విత్తనపు ఉండలు (సీడ్ బాల్స్) ఎంతగానో దోహదపడతాయని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.చైతన్య అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈకో క్లబ్ ఫర్ మిస్సింగ్ లైప్ కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా పాఠశాల విద్యార్థులు బుధవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా విత్తనపు ఉండలను తయారు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. విద్యార్థులు సపోటా, పనస, సీతాఫలం, చింత, కుంకుడు తదితర విత్తనాలను సేకరించారన్నారు. వీటిని మట్టిని ఉండలుగా చేసి వాటిలో ఒక్కొక్క విత్తనం పెట్టి వాటిని ఎండబెట్టి సీడ్స్ బాల్స్‌ని తయారు చేశారన్నారు. వీటిని రోడ్డు పక్కన, చెరువు గట్లపై, కొండలపై, గుట్టలు, బంజరు భూముల్లో వేయటం ద్వారా వర్షాలకు సీడ్‌బాల్స్‌లో ఉన్న విత్తనాలు మొలకెత్తి ఒకటి, రెండు సంవత్సరాల్లో వృక్షాలుగా మారతాయని అన్నారు. విద్యార్థులు 2,500 సీడ్ బాల్స్ తయారు చేశారని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, అదికేశవరెడ్డి, తిరుపతిరావు, నాగేశ్వరరావు, లక్ష్మి, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, కృష్ణవేణి, రోజా పాల్గొన్నారు.



సీడ్ బాల్స్‌ను చూపిస్తున్న విద్యార్థినులు

పిల్లల్ని బడిలో చేర్పించాలి

కంచిలి: బడిఈడు పిల్లలందర్నీ ఎటువంటి పనుల్లో పెట్టకుండా తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవోలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు అన్నారు. మండలంలోని పద్మతుల ప్రాథమికోన్నత పాఠశాల పరిధిలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా చైతన్య ర్యాలీని బుధవారం నిర్వహించారు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

డోకులపాడులో పారిశుద్ధ్య పనులు

వజ్రపుకొత్తూరు రూరల్: పారిశుద్ధ్య వారోత్సవాలు సందర్భంగా మండలంలో గల డోకులపాడులో బుధవారం సర్పంచ్ వడ్డి సరిత సమక్షంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. డ్రైనేజీలలో పూడికను తొలిగించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో డిక్కల తిరుమలరావు పనులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సచివాలయ మండల కన్వీనర్ వడ్డి కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి యాదవరావు ఉన్నారు.

బాలకార్మికులను పనుల్లో పెట్టొద్దు

కవిటి: నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార, వాణిజ్య సముదాయాలు లేదా ఇతర రంగాల్లో బాలకార్మికులను పనుల్లో పెడితే కఠిన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని అధికారులు హెచ్చరించారు. బాలకార్మికుల గుర్తింపు, నియంత్రణలో భాగంగా బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కవిటి, సోంపేటలలోని వివిధ దుకాణ సముదాయాలు, వస్త్ర దుకాణాలు, బేకరీలు, హోటళ్లు, బైక్ మెకానిక్ షెడ్లను అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎం.విజయకుమార్ తనిఖీ చేశారు. 18 ఏళ్ల లోపు బాల బాలికలను పనిలో పెట్టుకున్నట్లయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బాలల రక్షణ విభాగం నుంచి సామాజిక కార్యకర్త డి.మధుర మీనాక్షి, చైల్డ్ హెల్ప్ లైన్ నుంచి సూపర్‌వైజర్ ఎస్.వైకుంఠరావు, బ్రిడ్స్ చైల్డ్ లైన్ టీమ్ సభ్యులు స్వాతి, సోంపేట మండల విద్యాశాఖ అధికారి జోరాడు, కవిటి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఆర్.పి.కృష్ణారావు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



కవిటిలో తనిఖీలు చేపడుతున్న సిబ్బంది

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

● మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే శిరీషా

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా కోరారు. బుధవారం నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే హోదాలో తొలిసారిగా పాల్గొన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో చైర్మన్, కౌన్సిలర్లు ఎవరి పరిధిలో వారు పనిచేసుకోవడానికి స్వేచ్ఛ ఉంటుందని.. అన్నింట్లో కలుగుజేసుకోమని అన్నారు. మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడానికి అందరూ సహకరించాలని.. ఎవరైనా తగాదాలు, గొడవలు సృష్టిస్తే తోకలు కత్తిరిస్తామని వ్యాఖ్యానించారు. మున్సిపాలిటీలో మంచినీరు, శానిటేషన్ సమస్య అధికంగా ఉందని... ఎందుకు అలా జరుగుతుందని అధికారులను అడిగారు. మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. కేదారిపురం గ్రామం కొండపై రూ.700 కోట్లతో నిర్మించిన వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టుకు మున్సిపల్ పైపులైన్ అనుసంధానం చేస్తే 31 వార్డులకు పుష్కలంగా మంచినీరు అందుతోందన్నారు. ప్రస్తుతం ఆరు రోజులకు ఒకసారి తాగునీరు అందుతుందని చెప్పారు. అనంతరం మున్సిపాలిటీలో ఉన్న సమస్యల పరిష్కారంపై కౌన్సిలర్లు, నాయకులతో చర్చించారు. మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, సభ్యులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

ఇచ్ఛాపురం రూరల్: భవానీపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను బుధవారం పంపిణీ చేశార. వీటి ఉపయోగాన్ని అంగన్‌వాడీ కార్యకర్త బర్రి నరసమ్మ వివరించారు. చిన్నారులు, బాలింతలు పాల్గొన్నారు.

ఎక్కువ కేసుల రాజీకి కృషి చేయాలి

● జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి: ఈనెల 29న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల రాజీకి కృషి చేయాలని కోటబొమ్మాళి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత అన్నారు. కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు మేనేజర్లతో లోక్ అదాలత్‌పై బుధవారం సమీక్షించారు. వివిధ కేసుల్లో ఇరువర్గాల వారితో మాట్లాడి రాజీ కుదర్చాలని సూచించారు. కార్యక్రమంలో ఏజీపీ ఎస్.తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు, న్యాయవాదులు డి.నర్సింహమూర్తి, పి.అర్జునరావు, పల్లి వాసుదేవరావు, ఉప్పాడ తిరుమలరావు, బి.ధర్మారావు ఉన్నారు.

రాజీయే రాజమార్గం

టెక్కలి: రాజీయే రాజమార్గంగా లోక్‌అదాలత్‌లో అత్యధిక కేసులు రాజీ జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్ తేజ చక్రవర్తి మల్ల అన్నారు. ఈ నెల 29న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై స్థానిక కోర్టు ప్రాంగణంలో పోలీస్ అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ కేసులతో రోజుల తరబడి అవస్థలు పడుతున్న కక్షిదారులకు విముక్తి కలిగే విధంగా ఇరు పార్టీల అంగీకారంతో కేసులను పరిష్కరించుకునే విధంగా చూడాలని సూచించారు. ఏపీపీ హరిప్రియతో పాటు పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: మాట్లాడుతున్న సివిల్‌జడ్జి ప్రసన్నలత



టెక్కలి: మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి చక్రవర్తి మల్ల

ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై చర్యలు

● పలాస ఆర్డీవో భరత్‌నాయక్

వజ్రపుకొత్తూరు: ప్రభుత్వ స్థలాల ఆక్రమణకు గురైతే కఠిన చర్యలు తీసుకోవాలని పలాస ఆర్డీవో భరత్‌నాయక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ ఎం.సురేష్ అధ్యక్షతన స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బందితో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్త ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఎక్కడా నిర్లక్ష్యం ప్రదర్శించకుండా ఉండాలన్నారు. ప్రధానంగా ఇసుక అక్రమ రవాణా, గ్రావెల్ మైనింగ్‌పై దృష్టి సారించి నిరోధించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి పౌర సేవలను తక్షణమే పూర్తి చేయాలన్నారు. అనంతరం బెండి గేటు వద్ద ఉన్న హుద్‌హుద్ ఇళ్లను పరిశీలించారు. తహసీల్దార్ ఎం.సురేష్, ఉపతహసీల్దార్ వి.గిరిరాజ్, ఎంఆర్ఐ డి.పవిత్ర, మండల సర్వేయర్ కె.తిరుపతిరావు ఉన్నారు.

ఆక్రమణలను తొలగించండి

నందిగాం: మండలంలో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న ఆక్రమణలను గుర్తించి తక్షణం తొలగించాలని పలాస ఆర్డీవో భరత్ నాయక్ అధికారులను ఆదేశించారు. నందిగాం తహసీల్దారు కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు మండలంలోని నర్సిపురం రెవెన్యూ పరిధిలోని దేవదాయ శాఖ ఆధీనంలోని జగన్నాథస్వామి ఆలయ వివాద భూములను, వాటి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ వి.పద్మావతి, డీటీ భాగ్యలక్ష్మి, మండల సర్వేయర్ జోగారావు, రామారావు, వీఆర్వో ప్రసాద్, విలేజ్ సర్వేయర్ డిల్లేశ్వరరావు ఉన్నారు.



వజ్రపుకొత్తూరు: ఇళ్లను పరిశీలిస్తున్న అధికారులు

వంద రోజుల పనుల కల్పనే లక్ష్యం

కవిటి: గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అధికశాతం కుటుంబాలకు వంద రోజుల పనికల్పనే లక్ష్యంగా క్షేత్ర, సాంకేతిక సహాయకులు విధులు చేపట్టాలని ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. వేతనదారుల్లో ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు నిర్దేశించిన మేరకు పనుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. గృహనిర్మాణ శాఖకు సంబంధించి 90 రోజుల పనిదినాల లక్ష్యాల్ని పూర్తిచేయాలన్నారు. ఏపీవో టి.మోహనరావు, టీఏలు శ్యాంసుందర్, దివ్య, నీలాంబర్ ఉన్నారు.

పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

కోటబొమ్మాళి: రాబోవు కాలంలో కోటబొమ్మాళి మేజర్‌పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని స్థానిక టీడీపీ నాయకులు ఈవో చింతాడ సన్యాసిని బుధవారం కలిసి కోరారు. మంచినీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణతో పాటు పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విన్నవించారు. ఆ మేరకు యుద్ధప్రాతిపదికన పనులు చేపడతామని ఈవో వారికి హామీ ఇచ్చారు. నాయకులు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, కోరాడ గోవిందరావు, మజ్జి కృష్ణారావు, మూగు అచ్చెయ్యరెడ్డి, మెట్ట మోహన్, మంగి రమణ ఉన్నారు.